ఈనాడు హైదరాబాద్
సోమవారం 28 జులై 2014 20 పేజీలు

**Date 28-07-2014 Page No: 14**

# ఇన్‌కాయిస్‌లో సందడిగా 'ఓపెన్ డే'

నిజాంపేట, న్యూస్‌టుడే: ప్రగతినగర్ శివారులోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం(ఇన్‌కాయిస్)లో ఆదివారం నిర్వహించిన 'ఓపెన్ డే' సందడిగా సాగింది. నగరంలోని 11 పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సైతం కేంద్రాన్ని సందర్శించారు. ఆయా విభాగాల్ని సందర్శించి తమ సందేహాల్ని నివృత్తి చేసుకున్నారు. ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు సందర్శకులకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విశదీకరించారు. సముద్ర స్థితిగతులు, సునామీ అంశాలపై ప్రత్యేకంగా రూపొందించిన లఘుచిత్రాల్ని సైతం ప్రదర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఈ కేంద్రం రోజంతా సందడిగా మారింది.